ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 58 | పేజీలు: 6 | వెల: రూ.3/- | గురువారం 11 జూన్ 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## నెహ్రూ రికార్డును తిరగరాసిన మోడీ

### అత్యధిక కాలం ప్రధానిగా మోడీ బాధ్యతలు

**న్యూఢిల్లీ జూన్ 10 (ప్రభాత ఉదయం)**

నరేంద్ర మోదీ భారత ప్రధానిగా పగ్గాలు చేపట్టి బుధవారంతో 12 ఏళ్లు పూర్తయ్యాయి. అలాగే అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును కూడా ఆయన సొంతం చేసుకోనున్నారు. ఇప్పటివరకు ఈ రికార్డు నెహ్రూ పేరు మీద ఉంది. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చాక జరిగిన తొలి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచాక 1952 మే 13న ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. 1964 మే 27న మరణించేదాకా 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. కాంగ్రెసేతర పార్టీ తరఫున రెండు సార్లు పూర్తికాలపు ప్రధానిగా పదేళ్లు పనిచేసి రికార్డు సాధించిన మోదీ. ఎన్నికైన ప్రధానిగా నెహ్రూ రికార్డును అధిగమించనున్నారు. ఈ రకంగా ప్రధానిగా వరుసగా అత్యధిక కాలం దేశాన్ని పాలించిన రికార్డును నేటితో మోదీ తన ఖాతాలో వేసుకున్నారు. దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూను అధిగమించి ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. మోదీ 2014 మే 26న తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటినుంచి పదవిలో వరుసగా మూడోసారి కొనసాగుతున్నారు. బుధవారం తో ఆయన ప్రధానిగా 4,399 రోజులు పూర్తి చేసుకున్నారు. ఎన్నికైన ప్రధానమంత్రిగా నెహ్రూ 1952 మే 13 నుంచి 1964 మే 27 వరకు వరుసగా 4,398 రోజులు పని చేశారు. ఎన్నికైన తర్వాత వరుసగా అత్యధిక కాలం భారత ప్రధానిగా కొనసాగిన వారి జాబితాలో ఇందిరాగాంధీ మూడో స్థానంలో ఉన్నారు. ఆమె 1966 జనవరి 24 నుంచి 1977 మార్చి 24 వరకు వరుసగా 4,077 రోజులు పదవిలో ఉన్నారు.

## ప్రపంచానికి దిక్సూచిగా
# ఫ్యూచర్ సిటీ నిర్మాణం

- ఫ్యూచర్ సిటీని రద్దుచేస్తామంటే బండకేసి కొడతారు
- టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా తీర్చిదిద్దుతాం
- అభివృద్ధిని అడ్డుకుంటున్న బిజెపి, బిఆర్ఎస్
- నాలాల కబ్జాలతో హైదరాబాద్ మునిగిపోతోంది
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థను ప్రారంభించిన సిఎం రేవంత్



**హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తామని కొందరు మాట్లాడుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తు నగరాన్ని రద్దు చేస్తామంటే బండకేసి కొడతారని హెచ్చరించారు. బుధవారం భారత్ ఫ్యూచర్ సిటీలో.. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ భవనాన్ని ప్రారంభించారు. అలాగే లోగో, వెబ్‌సైట్‌ను సీఎం ఆవిష్కరించారు. అలాంటి వారికి రాజకీయంగా భవిష్యత్ ఉండదని విమర్శించారు. ఔటర్ రింగ్ రోడ్‌ను బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. అభివృద్ధి జరగొద్దని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఇపడు ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. శుక్రాచార్యుడు ఫామ్‌హౌస్‌లో ఉన్నారని ఎద్దేవా చేశారు. మారీచుడు, సుభాహు జనంలోకి వచ్చారని సెటైర్లు గుప్పించారు. వీళ్లంతా కలిసి తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఫైర్ అయ్యారు. కడుపునిండా విషం నింపుకొని కుట్రలు చేస్తున్నారని ఆగ్రహించారు. ఏడ్చేవాళ్లు ఏడవండి.. తాము అభివృద్ధి చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. నిన్న 2 గంటల వర్షానికే హైదరాబాద్ వరదమయమైందని చెపకొచ్చారు. ఇదేనా మీ పదేళ్ల అభివృద్ధి అని ప్రశ్నించారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. బతుకమ్మ కుంట ఏమైనా ఎర్ల సుధాకర్ తాత ఆస్తినా అని ప్రశ్నించారు. అంబర్‌పేటలో ఉన్న బతుకమ్మకుంటను ఎడ్ల సుధాకర్‌కు కేసీఆర్ రాసిచ్చారు. ఆనాటి ..మిగతా 2లో

# పాంతీయ వాదం.. ప్రమాదకరం

- ఉత్తరాది, దక్షిణాది అనే విభజన సరికాదు
- నేను తెలంగాణ అవుట్ సైడర్ ని కాను
- మాతృభూమిలో ఎక్కడకి వెళ్లాలో నాకు తెలుసు
- రాహుల్ గాంధీ ఉత్తరాది కదా.. దక్షిణాదికి ఎలా వస్తారు
- సంకుచిత సెంటిమెంట్లతో రాజకీయం సరికాదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు
- ఓ వార్తా సంస్థ పాడ్ కాస్ట్ లో కీలకాంశాల ప్రస్తావన



**హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రముఖ జాతీయ వార్తా సంస్థ ఏఎన్ఐ పాడ్‌కాస్ట్‌లో దేశ రాజకీయాలపై అత్యంత కీలకమైన, సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ , తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తుతున్న ఉత్తరాది వర్సెస్ దక్షిణాది వివాదాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఒక జాతీయ పార్టీ అయి ఉండి కూడా కాంగ్రెస్ ప్రాంతీయ పక్షపాతాన్ని, సంకుచిత సెంటిమెంట్లను ప్రోత్సహించడం ..మిగతా 2లో



## భారతీరాజా మృతి
# తీరని లోటు

### ఆయన దర్శకత్వంలో నటించడం గొప్ప అనుభూతి
### నివాళి అర్పించిన మెగాస్టార్ చిరంజీవి

**హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

విలక్షణ కథాంశాలతో యావత్ దేశాన్ని మెప్పించిన ఈ 'దర్శక శిఖరం' భారతీరాజా మరణవార్తతో అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాయి. ఆయన భౌతికకాయానికి



## దర్శక దిగ్గజం భారతీరాజ
# కన్నుమూత

### సంతాపం ప్రకటించిన సీఎం విజయ్, ప్రముఖ నటులు

**చెన్నై జూన్ 10 (ప్రభాత ఉదయం)**

తమిళ చలనచిత్ర చరిత్రలో గ్రామీణ కథలకు సరికొత్త దిశను చూపి, వెండితెరపై పల్లెటూరి అందాలను అత్యంత అద్భుతంగా ఆవిష్కరించిన సినీ దిగ్గజం, 'దర్శక ఇమయం' భారతీరాజా కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తుదిశ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అద్భుత చిత్రాలను అందించి, ప్రేక్షకులను అలరించిన ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటును మిగిల్చింది. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో ..మిగతా 2లో

## వేసవి నాటికి... మెడిగడ్డ బ్యారేజ్
# పునరుద్ధరణ

- జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాల పూర్తి
- సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్ల సిద్ధం
- నవంబర్-డిసెంబర్‌లో పునరుద్ధరణ పనుల ప్రారంభం.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

మెడిగడ్డ బ్యారేజ్‌తో పాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను అత్యంత శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి 2027 వేసవి నాటికి పూర్తిచేసి తిరిగి వినియోగంలోకి తీసుకువస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. మెడిగడ్డ బ్యారేజ్ వద్ద జరుగుతున్న సాంకేతిక పరిశోధనలు, హైడ్రాలజికల్ అధ్యయనాలు, జియోటెక్నికల్ పరీక్షలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ సర్వేలు మరియు పునరుద్ధరణ ..మిగతా 2లో



## కాంగ్రెస్‌లో
# టీఎంసీ విలీనం?

### ఖండించిన పార్టీ వర్గాలు
### రాహుల్‌తో తృణమూల్ నేత అభిషేక్ బెనర్జీ భేటీ

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం

**మొదటి పేజీ తరువాయి...**

నాయకులు ప్రభుత్వ భూముల్ని ఆక్రమించారు. అందుకే, హైడ్రాతో అక్రమ కట్టడాలను తొలగిస్తున్నాం. చెరువులను పునరుద్ధరిస్తున్నాం. లేక ఎకానమీ సృష్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. గ్లోబల్ సమ్మిట్ ద్వారా ప్రపంచదేశాలను ఇక్కడికి రప్పించాం. డిసెంబర్‌లోనూ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కబ్జాకోరులు బాధపడినా పర్వాలేదు.. తమ ప్రయత్నం ఆగదని తేల్చిచెప్పారు. కబ్జాకోరుల కోరలు పీకుతాం.. తోకలు కత్తిరిస్తామని హెచ్చరించారు. తెలంగాణకు 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని వ్యాఖ్యానించారు. ప్రపంచానికి దిక్సూచిగా ఫ్యూచర్ సిటీ నిర్మాణం నిలుస్తుందని పేర్కొన్నారు. టోక్యో, సింగపూర్‌తో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని చెపకొచ్చారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా ఫ్యూచర్ సిటీ అని ఉద్ఘాటించారు. ప్రపంచ దేశాలను ఫ్యూచర్ సిటీకి తీసుకొస్తున్నామని వివరించారు. ఫ్యూచర్ సిటీలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ కేవలం మన కోసం మాత్రమే కాదు.. మొత్తం ప్రపంచానికని అన్నారు. 150 రోజుల్లోనే ఈ కార్యాలయ నిర్మాణం పూర్తి చేశామన్నారు.

వచ్చే ఎనిమిదేళ్లలో న్యూయార్క్, టోక్యో, సింగపూర్‌తో పోటీపడేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తామని చెప్పారు. 2034 నాటికి ట్రిలియన్ డాలర్ ఎకానమీకి ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కావాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరాన్ని విస్తరించడం వల్లే ప్రపంచపటంలో ప్రత్యేక స్థానం లభించింది. బంగారం ధర కంటే రంగారెడ్డి భూముల ధరలే ఎక్కువ. ఆనాటి నిజాంలు, కులీకుతుబ్ షా హైదరాబాద్ నగరాన్ని అనేకసార్లు విస్తరించారు. హైటెక్‌సిటీ, ఓఆర్ఆర్, జీనోమ్ వ్యాలీని అడ్డుకోవాలని చాలా మంది కుట్రలు చేశారు. నగరాన్ని విస్తరించకపోతే 10లక్షల మంది ఐటీ నిపుణులు రాణించేవారా అని అన్నారు. ఫ్యూచర్ సిటీని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. బీఆర్ఎస్ రద్దయిన నోటు. ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు. ఇలాగే ప్రవర్తిస్తే వచ్చేసారి ప్రతిపక్ష హోదా కూడా రాదని హెచ్చరించారు.

# ఒత్తిడిని జయించి.. సవాళ్లను అవకాశాలుగా మలచుకోండి!

### సైబరాబాద్ ఎస్సైలకు వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక సదస్సు

### పోలీసు శాఖ ఒక విశ్వసనీయ బ్రాండ్.. నైతిక విలువలు కాపాడాలి: సీపీ ఎం. రమేష్

**శేరిలింగంపల్లి : జూన్ 10, (ప్రభాత ఉదయం)**

శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం ఒత్తిడితో కూడిన విధులు నిర్వహించే పోలీస్ అధికారులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఎం. రమేష్ పిలుపునిచ్చారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను అవకాశాలుగా మలుచుకున్నప్పుడే విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సబ్ ఇన్‌స్పెక్టర్ల కోసం ఆడిటోరియంలో "వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాలు" అనే అంశంపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ నేటి ఆధునిక బిజీ జీవితంలో నైతిక విలువలు తగ్గుతున్నాయని వాటిని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అధికారి వృత్తిపరమైన బాధ్యతలతో పాటు ఈ కింది అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.



సదస్సుకు హాజరైన ఎస్ఐలు..

ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ (ఒత్తిడి) మేనేజ్‌మెంట్, హెల్త్ మేనేజ్‌మెంట్‌లను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అటు కుటుంబ జీవితాన్ని ఇటు ఉద్యోగ బాధ్యతలను బ్యాలెన్స్ చేయడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రతి ఒక్కరూ తమను తాము ప్రతిరోజూ విశ్లేషించుకుంటూ స్పష్టమైన లక్ష్యాల దిశగా అడుగులు వేయాలి. పోలీసు శాఖ అనేది ఒక విశ్వసనీయ బ్రాండ్. దానికి తగిన నైతిక విలువలు, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథాన్ని ప్రతి అధికారి కాపాడాలి. కేసుల దర్యాప్తులో నిజాయితీ, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ సదస్సులో ముఖ్య వక్తగా



వ్యక్తిత్వ వికాసం నాయకత్వ లక్షణాలు సదస్సు లో మాట్లాడుతున్న సీపీ..

పాల్గొన్న ప్రముఖ సైకాలజిస్ట్ సుధీర్ సాండ్ర మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం, ఒత్తిడి నిర్వహణ, భావోద్వేగ నియంత్రణ, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై ఆయన అవగాహన కల్పించారు. పోలీసు విధుల్లో ఎదురయ్యే సవాళ్లను మానసిక దృఢత్వంతో ఎలా ఎదుర్కోవాలో ప్రాక్టికల్‌గా వివరించారు. నిరంతర అభ్యాసం, సానుకూల దృక్పథంతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డితో పాటు కమీషనరేట్ పరిధిలోని పలువురు పోలీస్ అధికారులు, సబ్-ఇన్‌స్పెక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దర్శక దిగ్గజం భారతీరాజ కన్నుమూత

**మొదటి పేజీ తరువాయి...**

జన్మించిన భారతీరాజా, 1977లో విడుదలైన 16 వయతినిలే' చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేసి అప్పట్లోనే పెద్ద సంచలనం సృష్టించారు. అప్పటివరకు స్టూడియోలకే పరిమితమైన సినిమాలను అవుట్‌డోర్‌కు తీసుకొచ్చి, తమిళ సినిమాల్లో గ్రామీణ జీవన విధానాన్ని , అక్కడి సహజత్వాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అందుకే ఆయనను అభిమానులు, పరిశ్రమ వర్గాలు ఎంతో గౌరవంగా 'దర్శక ఇమయం' అని పిలుచుకుంటారు. ఆయన కెరీర్‌లో సిగప రోజక్కల్, కిజక్కే పోగుం రైల్, అలైగల్ ఓయ్వతి-లల్లై, ముదల్ మరియాదై, కరుత్తమ్మ వంటి ఎన్నో క్లాసిక చిత్రాలను తెరకెక్కించారు. ఆయన మృతికి సినీ, రాజకీయ పరిశ్రమకు చెందిన పలువురు సంతాపం తెలిపారు. సిఎం విజయ్ నివాళి అర్పించారు.

### భారతీరాజా భౌతిక కాయం వద్ద సిఎం విజయ్ నివాళి

దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజాకు సిఎం విజయ్ నివాళి అర్పించారు. భారతీరాజా నివాసానికి వెళ్లిన సిఎం ఆయన భౌతికకాయం వద్ద పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమిళ చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను గుర్తు చేశారు. అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చలనచిత్ర పరిశ్రమకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపకుడు, దిగ్గజ దర్శకుడైన భారతీరాజా తుది వీడ్కోలుకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలను కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు స్పందించిన సీఎం విజరు, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రభావవంతమైన, విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతీరాజా అని కొనియాడింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్న ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులను మరియు మరెన్నో ప్రశంసలను ఆయన అందుకున్నారని గుర్తుచేసింది.

### చిత్రపరిశ్రమ గొప్ప దర్శకుడిని కోల్పోయింది: ఖుష్బూ

లెజెండరీ దర్శకుడు భారతీరాజా మరణ వార్తతో దక్షిణాది సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. భారతీరాజాతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ సందేశాలు పంచుకుంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ నటి ఖుష్బూ చేసిన సోషల్ మీడియా పోస్ట్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. భారతీరాజా మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఆమె పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమ ఒక గొప్ప దర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పోస్ట్‌లో ఖుష్బూ మాట్లాడుతూ మనందరికీ ఎంతో ఇష్టమైన దర్శకుడు భారతీరాజా ఇక లేరనే వార్త నమ్మలేకపోతున్నాను. ఆయన మరణం తమిళ సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన రూపొందించిన సినిమాలు ఒక ప్రమాణంగా నిలిచాయి. భవిష్యత్తులో వచ్చే తరాల దర్శకులకు, సినిమా ప్రేమికులకు ఆయన చిత్రాలు ఒక మార్గదర్శకంగా నిలుస్తాయి' అని పేర్కొన్నారు. భారతీరాజాతో తనకు ఉన్న ఓ మధుర జ్ఞాపకాన్ని కూడా ఖుష్బూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నాం నన్ను రెండు జడలతో చూపిస్తూ ఒక అందమైన సినిమా చేయాలని ఆయన ఎపడూ చెప్పేవారు. ఆ ప్రాజెక్ట్ గురించి చాలాసార్లు మాట్లాడేవారు. కానీ ఇపడు ఆ కల ఇక ఎప్పటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది అంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఖుష్బూ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అభిమానులు కూడా ఆమె పోస్ట్‌కు స్పందిస్తూ భారతీరాజా గురించి తమ జ్ఞాపకాలను పంచుకుంటున్నారు. గ్రామీణ నేపథ్య కథలకు కొత్త అర్థం చెప్పిన దర్శకుడిగా భారతీరాజా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రేమ, కుటుంబ బంధాలు, మానవ సంబంధాలను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించిన ఆయన చిత్రాలు తరతరాల ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాయి. భారతీరాజా మరణంతో ఒక గొప్ప దర్శకుడి యుగానికి ముగింపు పలికినట్లైందని సినీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. ఆయన సృష్టించిన పాత్రలు, తెరకెక్కించిన కథలు, తెలుగు-తమిళ సినీ పరిశ్రమలకు అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచి పోతాయని అభిమానులు పేర్కొన్నారు.

## భారతీరాజా మృతి

# తీరని లోటు

**మొదటి పేజీ తరువాయి...**

నివాళులర్పించేందుకు సినీ ప్రముఖులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ విషాద సమయంలో మెగాస్టార్ చిరంజీవి సామాజిక మాధ్యమాల ద్వారా స్పందిస్తూ అత్యంత ఎమోషనల్ అయ్యారు. భారతీయ చలనచిత్ర రంగం ఇవాళ ఒక అసాధారణ కథకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి మట్టి పరిమళాలను, అచ్చమైన మానవ సంబంధాల సున్నితత్వాన్ని, అమాయకత్వంతో కూడిన ప్రేమను, సామాన్యుల జీవితాల్లోని భావోద్వేగాలను వెండితెరపై అద్భుతమైన కావ్యాలుగా మలిచిన ఘనత భారతీరాజా గారికే దక్కుతుందని చిరంజీవి కొనియాడారు. ఆయన సృష్టించిన చిత్రాలు కేవలం ప్రేక్షకులను అలరించడమే కాకుండా, రాబోయే ఎన్నో తరాల యువ దర్శకులకు దిక్సూచిలా, స్ఫూర్తిప్రదాతగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1987లో భారతీరాజా గారి దర్శకత్వంలో వచ్చిన క్లాసిక ఎమోషనల్ డ్రామా 'ఆరాధన' చిత్రంలో తామిద్దరం కలిసి పనిచేసిన మధుర జ్ఞాపకాలను చిరంజీవి ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఆ సినిమాలో తాను పోషించిన 'పులిరాజు' అనే వైవిధ్యమైన పాత్ర తన కెరీర్‌లో ఎప్పటికీ ప్రత్యేకమని, అటువంటి గొప్ప పాత్రను తనతో చేయించిన అదృష్టం ఆ దర్శకేంద్రుడి వల్లే దక్కిందని చెప్పారు. షుటింగ్ సమయంలో సినిమా పట్ల భారతీరాజా గారికి ఉన్న ప్యాషన్, ఆయన చూపించిన అంకితభావం, అంత పెద్ద దర్శకుడైనా ఆయనలో ఉన్న నిరాడంబరత్వం తన మనసుపై ఎనలేని ముద్ర వేశాయని మెగాస్టార్ గుర్తుచేసుకున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన భౌతికంగా మనల్ని విడిచివెళ్లినా ఆయన చిత్రాల ద్వారా ఎప్పటికీ చిరస్మరణీయంగానే ఉంటారని పేర్కొంటూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## వేసవి నాటికి... మెడిగడ్డ బ్యారేజ్

# పునరుద్ధరణ

**మొదటి పేజీ తరువాయి...**

ప్రణాళికల పురోగతిని బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. జూలై తొలి వారానికి అన్ని సాంకేతిక, హైడ్రాలజికల్ అధ్యయనాలు పూర్తవుతాయని, అనంతరం సేకరించిన నివేదికలను కేంద్ర జల సంఘం, జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థలకు పంపుతామని తెలిపారు. వాటి సూచనల మేరకు 2026 సెప్టెంబర్ నాటికి పునరుద్ధరణ డిజైన్లను ఖరారు చేస్తామని చెప్పారు. వర్షాకాలం ముగిసిన వెంటనే నవంబర్ చివరి వారంలో లేదా డిసెంబర్ తొలి వారంలో పునరుద్ధరణ పనులు ప్రారంభిస్తామని, ఒకే పని సీజన్‌లో పనులు



ప్రేమావతిపేట పాండురంగ శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

### ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన సందర్భంగా రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్ల లో గల దేవాలయాలలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు వై శ్రీధర్, తోకల శ్రీనివాస్ రెడ్డి, పి మల్లేష్ యాదవ్, రావుల భాస్కర్ తదితరులు



ప్రగతి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు.



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ లో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) గోడౌన్‌ను రాష్ట్ర అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వి.వెంకటేశ్వర్లు బుధవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో త్రైమాసిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి గోడౌన్ లో భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్లు , కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు ఎన్నికల సామగ్రి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈవీఎం ల నిర్వహణ, భద్రత, రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎంల భద్రత విషయంలో ఎలాంటి అలసత్వం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, సంరక్షణ, నిర్వహణలో నిర్దేశిత విధానాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.తదనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించి, వారి సమక్షంలోనే గోడౌన్‌కు సీల్ వేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ శ్రీధర్, తహసీల్దార్, ఈవీఎం గోడౌన్ ఇన్‌చార్జి బొమ్మ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాంతీయ వాదం.. ప్రమాదకరం

**మొదటి పేజీ తరువాయి...**

విడ్డూరంగా ఉందన్నారు. దశాబ్దాలుగా హైదరాబాద్‌లోనే ఉంటూ, ఇక్కడి సమాజంతో మమేకమైన తనను కాంగ్రెస్ నేతలు కొందరు అవుట్‌సైడర్ అని పిలవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొందరు చిల్లర శక్తులను నాపైకి పంపుతూ హైదరాబాద్‌లో అడుగుపెట్టలేవని బెదిరిస్తున్నారని, నా మాతృభూమిలో నేను ఎక్కడికి వెళ్లాలో చెప్పడానికి ఇది ఎవరి జాగీరు కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి పవన్ కల్యాణ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ పార్టీ గనుక ప్రాంతీయ పక్షపాతంతో నన్ను హైదరాబాద్ రాకూడదని చెబితే, అప్పుడు నేను కూడా రాహుల్ గాంధీకి ఒక విషయం చెప్పాల్సి ఉంటుంది. రాహుల్ గాంధీ కూడా భారతదేశంలోని దక్షిణ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదు.. ఆయన ఉత్తరాది వ్యక్తి, మరి ఆయన ఇక్కడికి ఎలా వస్తారు, ఎలా పోటీ చేస్తారు?" అని పవన్ ప్రశ్నించారు. ప్రాథమిక హక్కులు, జాతీయ విలువల గురించి మాట్లాడే ఒక జాతీయ పార్టీ హఠాత్తుగా ఇటువంటి సంకుచిత రాజకీయాలకు పాల్పడటం దేశ సమగ్రతకే ప్రమాదకరమని హెచ్చరించారు. తన మాతృభూమిలో తాను ఎక్కడికైనా వెళ్లే హక్కు తనకు ఉందని, ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదని తేల్చిచెప్పారు.

### దేశాన్ని విభజించేలా మాట్లాడకూడదు!

ఇక దేశంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న నియోజకవర్గాల పునర్విభజన అంశంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ వంటి దక్షిణాది నేతలు వ్యక్తపరుస్తున్న ఆందోళనలపై పవన్ కల్యాణ్ స్పందించారు. జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు.. నియోజకవర్గాల విభజన వల్ల లోక్‌సభ స్థానాలను, రాజకీయ ప్రాధాన్యతను కోల్పోతామనే భయాన్ని వ్యక్తపరచడంలో ఒక తార్కిక అర్థం ఉందని ఆయన అంగీకరించారు. అయితే, పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గకుండా సీట్లను దామాషా ప్రకారం పెంచుతామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఈ సమస్యను కేవలం సాంకేతిక, పరిపాలనాపరమైన కోణంలో చర్చించి పరిష్కరించుకోవాలే తప్ప, దానిని సాకుగా తీసుకుని ఉత్తరాది - దక్షిణాది విభేదాలను మధ్యలోకి తీసుకురావాల్సిన అవసరం ఎక్కడుందని ఆయన నిలదీశారు.

### ప్రాంతీయవాదం..తీవ్రవాదం కంటే ప్రమాదకరం

ప్రాంతీయవాదం అనేది కొన్నిసార్లు తీవ్రవాదం కంటే ప్రమాదకరంగా మారుతుందని, అది దేశ ఐక్యతను దెబ్బతీస్తుందని పవన్ కల్యాణ్ ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న ముఖ్యమంత్రులు దేశాన్ని ముక్కలు చేసే విధంగా మాట్లాడటం సరికాదని, అటువంటి వ్యాఖ్యలను ఖచ్చితంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ గుజరాత్ నుండి వచ్చారని, యావత్ దేశాన్ని ఏకం చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ మాతృభాష కూడా హిందీ కాదని గుర్తు చేశారు. భాష, ప్రాంతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తే చివరకు సైన్యం కూడా సరిగ్గా పనిచేయలేని పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలు ఆర్థిక సహకారం, పన్నుల గురించి మాట్లాడితే.. రేపు ఉత్తరాది రాష్ట్రాలు వచ్చి 'దేశ సరిహద్దుల్లో కాపలా కాసే ఎక్కువ మంది సైనికులను మేము అందిస్తున్నాం' అని వాదిస్తే దానికి ముగింపు ఎక్కడ ఉంటుందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు.

### వ్యక్తిగత విషయాలనూ పంచుకున్న పవన్

ఈ ఇంటర్వ్యూలో పవన్ కల్యాణ్ తన వ్యక్తిగత ఆలోచనలను, యువత మానసిక స్థితిని కూడా పంచుకున్నారు. ప్రస్తుత తరం యువతకు ఈ ఉత్తర-దక్షిణ ఘర్షణలపై ఎలాంటి ఆసక్తి లేదని, వారు కేవలం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ప్రాథమిక అవసరాల గురించే ఆలోచిస్తున్నారని చెప్పారు. రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం ఇలాంటి విభేదాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. తాను చిన్నప్పటి నుండి గట్టి జాతీయవాద ) భావజాలంతో పెరిగానని, దేశ ప్రయోజనాలే తనకు అన్నింటికంటే మిన్న అని స్పష్టం చేశారు. తనకు తెలంగాణలో ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆసక్తి లేకపోయినప్పటికీ, 2007 నుండి తన వెంటే నడుస్తున్న కరడుగట్టిన తెలంగాణ యువత, జనసేన క్యాడర్ అక్కడ బలంగా ఉన్నారని.. వారి ద్వారా తెలంగాణ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని పవన్ కల్యాణ్ పునరుద్ఘాటించారు.

# కట్టుకున్నవాడే కాలయముడు

**కల్పిత కథతో పోలీసులనే బురిడీ కొట్టించాలనుకున్న భర్త!.. బిహార్ సుపారీ గ్యాంగ్‌తో భార్య గొంతు కోయించిన కిరాతకుడు..**

**క్లూస్ దొరకకుండా డ్రామాలు.. ఐడీఏ బొల్లారం మర్డర్ మిస్టరీని ఛేదించిన సైబరాబాద్ పోలీసులు!**

**శేరిలింగంపల్లి : జూన్ 10, (ప్రభాత ఉదయం)**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న శేర్లింగంపల్లి డిసిపి శ్రీనివాస్ తో పాటు ఇతర అధికారులు..



హత్య కేసులో ప్రధాన నిందితుడు భర్త అనిల్ కుమార్ సాహు..

చీకటి పడింది.. మార్కెట్ నుంచి భార్యాభర్తలు బైక్‌పై వస్తున్నారు.. నిర్మానుష్య ప్రాంతం రాగానే బైక్ ఆగిపోయింది.. పొదల్లోంచి వచ్చిన ముగ్గురు దుండగులు దాడి చేశారు.. భార్యను లాక్కెళ్లి గొంతు కోశారు.. అడ్డుకోబోయిన భర్తపైనా దాడి చేసి గాయపరిచారు.. చివరకు బైక్ ఎత్తుకెళ్లారు..! సినిమా స్క్రిప్ట్‌ను తలపించేలా భర్త అల్లిన ఈ కట్టుకథ వెనుక.. కనురెప్పపాటులో కట్టుకున్న భార్య ప్రాణాలు తీయించిన ఒక నరరూప రాక్షసుడి అసలు రంగు బయటపడింది. ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన మీనాదేవి హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. భార్యను అంతమొందించేందుకు బిహార్ నుంచి ప్రొఫెషనల్ సుపారీ గ్యాంగ్‌ను రప్పించిన భర్త అనిల్ కుమార్ సాహ్‌తో పాటు మరో కిరాతకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

**డబ్బుల తగాదా.. రోడ్డు ప్రమాదం.. పెరిగిన కక్ష!**

పోలీసుల విచారణలో దిగ్భ్రాంతికరమైన నిజాలు వెలుగుచూశాయి. మృతురాలు మీనాదేవి (36), నిందితుడు అనిల్ కుమార్ సాహ్‌లు భార్యాభర్తలు. అయితే గత మూడేళ్లుగా అనిల్ సంపాదన అంతా మీనాదేవి తన పుట్టింటికి పంపుతుండటంతో వీరి మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. దీనికి తోడు కొంతకాలం క్రితం అనిల్ ఓ రోడ్డు ప్రమాదానికి గురై శారీరకంగా బలహీనపడ్డాడు. అప్పటి నుంచి భార్య తనను నిర్లక్ష్యం చేస్తోందని, వేధిస్తోందని అనిల్ మనసులో తీవ్రమైన కక్ష పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమెను దారి నుంచి తప్పించాలని డిసైడ్ అయ్యాడు.

**2 లక్షల సుపారీ.. బిహార్ గ్యాంగ్ ఎంట్రీ**

బిహార్‌కు చెందిన మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ గంజాయి లిక్కర్ స్మగ్లర్ రింకూ కుమార్‌తో అనిల్‌కు పాత పరిచయం ఉంది. భార్యను చంపేందుకు అనిల్ అతనికి రూ. 2 లక్షల సుపారీ ఆఫర్ చేశాడు. డీల్ ఓకే అవ్వడంతో రింకూ కుమార్ తన అనుచరులైన రంజన్, నీరజ్‌లను వెంటబెట్టుకొని మే 29న నగరానికి చేరుకున్నాడు. అనిల్‌ను కలిసి, గత నెల 30 రాత్రి హత్య చేయాలని ఆ తర్వాత ఎలా తప్పించుకోవాలో పథకం వేసుకున్నారు.

**పక్కా ప్లాన్ ప్రకారం గొంతు కోసి హత్య**

గత నెల 30 రాత్రి 9 గంటల సమయంలో గాంధీగూడెం శివార్లలోని మీటర్ ఫ్యాక్టరీ వద్ద ప్లాన్ ప్రకారం అనిల్ బైక్ ఆపాడు. పొదల్లో మాటు వేసిన బిహార్ గ్యాంగ్ మీనాదేవిని లాక్కెళ్లి, నిర్దాక్షిణ్యంగా గొంతు కోసి చంపేశారు.

**డ్రామాలు ఆడిన భర్త..**

పోలీసులను ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అనిల్ ఒక పెద్ద హైడ్రామా ఆడాడు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తన భార్యను అపహరించి లైంగిక దాడి చేసి చంపేసినట్లు సీన్ క్రియేట్ చేశాడు. తనను కూడా కాపాడబోతుంటే కొట్టారంటూ.. తానే స్వయంగా చేతుల మీద, వీపు మీద బ్లేడుతో గీరుకుని చిన్న చిన్న గాయాలు చేసుకుని అమాయకుడిలా నటించాడు. హత్య అనంతరం నిందితులు బైక్‌ను నగర శివార్లలో వదిలేసి ప్రైవేట్ బస్సులో బిహార్ పారిపోయారు.

**వేటాడిన పోలీసులు.. బిహార్‌లో అరెస్ట్**

మృతురాలి సోదరుడు సోనూలాల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో సైబరాబాద్ జాయింట్ సీపీ, ఎస్ఓటీ, ఆర్సీ పురం డివిజన్ పోలీసులు అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి, ఎస్ఓటీ హెడ్ శోభన్ కుమార్ పర్యవేక్షణలో 8 బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలతో భర్త గుట్టు రట్టు చేశారు. బిహార్‌లోని పశ్చిమ చంపారన్ జిల్లా చంపతియాలో నిందితుడు రంజన్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకుని ట్రాన్సిట్ వారెంట్‌పై నగరానికి తరలించారు. భర్త అనిల్‌ను కూడా అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు రింకూ కుమార్ప పై బిహార్, పంజాబ్, హర్యానాలో పలు కేసుల్లో నిందితుడుఖగా ఉన్నాడు. పరారీలో ఉన్న నీరజ్ పై 7 బాడీఫెన్స్ కేసులున్న రౌడీషీటర్ కోసం పోలీసులు గాలిస్తున్నట్లు డీసీపీ తెలిపారు. చాకచక్యంగా కేసు ఛేదించిన పోలీస్ బృందాన్ని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు.




జే సీ బీ ల ఛార్జీ లను పెంచాలని దుర్గా నగర్ లో నిరసన వ్యక్తం చేస్తున్న జేసీబీ ల యజమానులు

## జేసీబీల రేట్లు పెంచాలి

**బుద్వేల్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**




జేసీబీ ఛార్జీలను పెంచాలని కోరుతు బుధవారం దుర్గానగర్ లో జేసీబీ యజమానుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. జేసీబీ యంత్రాలను ఒక చోటకు తీసుకువచ్చి నిరసన లో పాల్గొన్నారు. జేసీబీ లను గంటకు రూ.1200లు, మినిమమ్ రూ.3600, మొత్త 0 దినం కు రూ.9000, బ్రేకర్ కు రూ.1500లు, డ్రైవర్ బత్త రూ.500 లు చొప్పున చెల్లించాలని కోరుతు నిరసన లో పాల్గొన్నారు. ఈ రేట్లను పెంచే వరకు తమ నిరసన కొనసాగుతుందన్నారు. ఈ విషయంపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, మైలార్ దేవుపల్లి పోలీసులను కలసి వినతి పత్రాలు కూడా ఇచ్చినట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి

**బుద్వేల్, జూన్ 10(ప్రభాత ఉదయం)**

రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ బుధవారం దుర్మరణం పొందింది. ఈ సం ఘటన బుధవారం సాయంత్రం పల్లెచెరువు మహేశ్వరీ ఆయిల్ మిల్ వద్ద జరిగింది. వివరాలను మైలార్దేవుపల్లి ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి వెల్లడించారు. రాజేంద్రనగర్ గాంధీనగర్ కు చెందిన మహేశ్, మౌనిక లు భార్యభర్తలు. వీరికి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బుధవారం వీరిరువులు మౌనిక తల్లిగారింటికి వెళ్లి తిరిగి వస్తున్నారు. వారి ద్విచక్రవాహనం పల్లెచెరువు సమీపంలోని మహేశ్వరీ ఆయిల్ మిల్ వద్దకు రాగానే వెనుకాల నుంచి వచ్చిన ఓ కారు అతివేగంగా వచ్చి వీరి ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టింది. ఈ ప్రమాదంలో మౌనిక (26) కు తీవ్ర గాయాలు తగిలాయి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు ఆమె మరణించింది. భర్త ఫిర్యాదు మేరకు మైలార్దేవుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అనారోగ్యంతో ఓ మహిళ ఆత్మహత్య

**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

అనారోగ్య సమస్యల కారణంగా ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. మైలార్ దేవుపల్లి ఎస్ఐ పైడి నాయుడు కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి.... శాస్త్రీపురం అన్సారీ రోడ్డుకు చెందిన షేక్ ముస్తాఫా, రేష్మా బేగం లు ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక పాప ఉంది. ప్రస్తుతం వీరు లక్ష్మీగూడ రాజీవ్ గృహ కల్ప లో నివాసం ఉంటున్నారు. కొన్ని రోజులుగా రేష్మా అనారోగ్యంతో బాదపడుతుంది. భర్త ఎన్నో ప్రయత్నాలు చేసిన ఆమె ఆరోగ్యం బాగుపడలేదు. మం గళవారం రాత్రి 11 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో రేష్మా బేగం ఫ్యాన్ కు చున్నీ తో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త తో పాటు బందువులు ఎంత సేపు తలుపులు కొట్టినా ఆమె తీయలేదు. తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూడగా రేష్మా బేగం మరణించి కనిపించింది. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రధాని మోడీ 12 ఏళ్ల పదవీకాలం పూర్తయిన సందర్భంగా బిజెపి నాయకులు ఆలయాల్లో పూజలు

**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, పేదల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ ఇండియా, జాతీయ భద్రత, మహిళా సాధికారత, రైతు సంక్షేమం వంటి అనేక రంగాల్లో భారత్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 సంవత్సరాల పాలన భారత చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించబడే యుగంగా నిలిచిపోతుందని, "వికసిత భారత్ -- 2047" లక్ష్య సాధనకు ప్రతి బీజేపీ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్ సి మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి , ఓబీసీ స్టేట్ లీడర్ అడికే రాజు , అడికే మహేందర్, బల్ల శ్రీనివాస్ యాదవ్, గూడూరి అంజి, వల్లూరి శ్రీనివాస్ , జే ఎం శ్రీనివాస్ , నిఖిల్ , జే వినయ్ , రాగవేంద్ర రెడ్డి , వినయ్ రెడ్డి , చరణ్ తదితరులు పాల్గొన్నారు.




వివిధ శాఖల అధికారులతో సమావేశమైన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

## వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండ జాగ్రత్తలు తీసుకోవాలి

**రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి**

**బుద్వేల్, జూన్ 10 (ప్రభాత ఉదయం) :**

వర్షాకాలంలో ప్రజలు, వాహన దారులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి కోరారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుధవారం రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. హైడ్రా, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, ప్రాజెక్ట్ విభాగ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. నాలాలపై ఎక్కడైనా కప్పులు లేకుండా ప్రమాదకరంగా ఉంటే గుర్తించి జీహెచ్ఎంసి అధికారులు వాటిని బాగు చేయాలన్నారు . జలమండలికి చెందిన పనులు అయితే ఆ శాఖ అధికారులకు తెలియజేయాలని చెప్పారు. రోడ్ల పై నీరు నిల్వ ఉండే చోట్ల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. వాహనదారులు, ప్రజలు, పాదచారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాలు ఉప్పడే సందర్భాలలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. ఎక్కడ ఎవరు నిర్లక్ష్యంగా ఉండకూడదని సూచించారు



## నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయం

**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

దేశానికి అంకితభావంతో సేవ చేస్తూ అభివృద్ధి, సంక్షేమం, సుశాసనానికి ప్రతీకగా నిలిచిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించారని బిజెపి నాయకులు అన్నారు. బుధవారం ప్రధానమంత్రిగా మోడీ 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకుని, దేశంలోనే అత్యధిక కాలం నిరంతరాయంగా సేవలందించిన ప్రధానమంత్రులలో ఒకరిగా చరిత్ర సృష్టించిన సందర్భంగా, జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ తో పాటు బీజేపీ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి తో కలిసి నార్సింగి శివాంజనేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని, భారతదేశం మరింత వైభవంగా ఎదగాలని ప్రార్థించారు. అనంతరం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ వేదికపై మరింత శక్తివంతమైన, ఆత్మనిర్భరమైన, విశ్వగురువుగా ఎదుగుతుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోబి జె పి నాయకులు బొక్క బాల్ రెడ్డి, అంజన్ కుమార్ గౌడ్, దిలీప్ ఆచార్య, లక్ష్మీనారాయణ, నాగేష్, అమర్ సింగ్, సత్యనారాయణ శివాజీ , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐఐఆర్ఆర్ తాత్కాలిక డైరెక్టర్‌గా డా.ఎం. శ్రీనివాస ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

**బుద్వేల్ , జూన్ 10 (ప్రభాత ఉదయం) :**



ఐ ఐ ఆర్ ఆర్ తాత్కాలిక డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం శ్రీనివాస్ ప్రసాద్

భారతీయ వరి పరిశోధనా సంస్థ పంట రక్షణ విభాగం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డా. ఎం. శ్రీనివాస్ ప్రసాద్ బుధవారం భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి న్యూ ఢిల్లీ వారి ఉత్తర్వుల మేరకు సంస్థ తాత్కాలిక సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించారు. డా. శ్రీనివాస్ ప్రసాద్ వరి పంటలో వ్యాధి నిర్వహణ రంగంలో విశేష అనుభవం కలిగిన శాస్త్రవేత్త. వరి బ్లాస్ట్ వ్యాధి నివారణ లో ఆయన దేశంలోనే ప్రముఖ నిపుణులు. ఈ వ్యాధి యొక్క వ్యాప్తి, విషాణు వైవిధ్యం, సమగ్ర నివారణ విషయాలలో ఆయన చేసిన పరిశోధనలు దేశ వరి సేద్యానికి ఎనలేని మేలు చేశాయి. డా. శ్రీనివాస్ ప్రసాద్, జాతీయ, అంతర్జాతీయ సమాలోచిత పత్రికలలో పెద్ద సంఖ్యలో పరిశోధన వ్యాసాలు ప్రచురించారు. వరి పాథాలజీలో పలువురు పరిశోధనా విద్యార్థులకు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. జాతీయ, అంతర్జాతీయ సహకార పరిశోధనా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని, వరి వ్యాధి నిర్వహణపై జరిగిన పలు శాస్త్రీయ సభలలో భారతదేశ ప్రతినిధిగా పనిచేశారు. తాత్కాలిక సంచాలకులుగా డా. శ్రీనివాస్ ప్రసాద్, భారతీయ వరి పరిశోధనా సంస్థ కు శాస్త్రీయ, పరిపాలనా నాయకత్వం అందించనున్నారు. భారతీయ వరి పరిశోధనా సంస్థ లో పంట ఉత్పత్తి విభాగాధిపతి డా. ఎం.బి.బి. ప్రసాద్ బాబు, సంస్థలోని శాస్త్రవేత్తలు, సాంకేతిక, పరిపాలనా సిబ్బంది తరపున, డా. శ్రీనివాస ప్రసాద్ గారికి ఈ ముఖ్యమైన బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆయన సమర్థవంతమైన నాయకత్వంలో ఐఐఆర్ఆర్ మరింత ఉన్నత స్థాయికి ఎదుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్రధానమంత్రి ఎనర్జీ కెరీర్ రీసెర్చ్ గ్రాంట్‌కు ఎంపికైన నార్మ్ శాస్త్రవేత్త

**బుద్వేల్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**



డాక్టర్ సురేష్ కుమార్ మొజ్జాడ

కేంద్ర ప్రభుత్వానికి చెందిన అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ అం దించే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రధాన మంత్రి ఎనర్జీ కెరీర్ రీసెర్చ్ గ్రాంట్ ను రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) డాక్టర్ సురేశ్ కుమార్ మొజ్జాడ గెలుచుకున్నారు. దేశ వ్యాప్తంగా వచ్చిన వేలాది పరిశోధనల ప్రతిపాధనల మధ్య అత్యంత పోటీతో కూడిన ఎంపిక ప్రక్రియ లో డాక్టర్ సురేశ్ కుమార్ ప్రతిపాదించిన పరిశోధన ప్రాజెక్టు ఎంపిక కావడం విశేషం. రూ.63.7 లక్షల నిధులతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు భారత సముద్ర మత్స్య పాలన రం గానికి శాస్త్రీయ, సంకేతిక, ఆర్థిక ప్రణాళికలలో కొత్త దిశను నిర్దేశించనుంది.



## ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రగతి

**రాజేంద్రనగర్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గత 12 ఏళ్లు ప్రధానిగా పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ నాయకులు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్ గూడ డివిజన్ పోచమ్మ దేవాలయంలో హారతి కార్యక్రమం బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమ, భారతదేశ ప్రగతి కోసం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## తీవ్రవాద కార్యకలాపాలు ఎదుర్కోవడంలో

# యూఏపీఏ చట్టం కీలకమైనది

### తెలంగాణ పోలీస్ అకాడమీలో యూఏపీఏ పై మూడు రోజుల సామర్థ్య వృద్ధి శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగింపు

**హైదరాబాద్, జూన్ 10(ప్రభాత ఉదయం)**





జాతీయ దర్యాప్తు సంస్థ హైదరాబాద్ శాఖ ఆధ్వర్యంలో "అన్‌లాఫుల్ యాక్టివిటీస్ (ప్రివెన్షన్) యాక్ట్ -- 1967 " పై నిర్వహించిన మూడు రోజుల సామర్థ్య వృద్ధి శిక్షణా కార్యక్రమం బుధవారం తెలంగాణ పోలీస్ అకాడమీలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం ఈనెల 8 నుండి 10వ తేదీ వరకు నిర్వహించబడింది. ఉగ్రవాదం, దేశ వ్యతిరేక కార్యకలాపాలు, జాతీయ భద్రతకు సంబంధించిన కేసుల దర్యాప్తులో పోలీసు అధికారుల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఐఏ హైదరాబాద్ శాఖ ఎస్పీ స్వప్నిల్ మహాజన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ విభాగాలకు చెందిన డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. యూఏపీఏ చట్టంలోని నిబంధనలు, ఉగ్రవాద కేసుల దర్యాప్తు విధానాలు, సాక్ష్యాల సేకరణ, నిఘా సమాచార వినియోగం, అభియోగాల నిరూపణ వంటి అంశాలపై నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన సభకు తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, ఐపీఎస్ డీజీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...దేశ సమగ్రత, సార్వభౌమత్వం అంతర్గత భద్రతకు సవాళ్లు విసురుతున్న ఉగ్రవాద, తీవ్రవాద కార్యకలాపాలను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో యూఏపీఏ చట్టం కీలకమైనదని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా పోలీసు అధికారులు ఉగ్రవాద సంబంధిత కేసుల దర్యాప్తును మరింత వేగవంతంగా, శాస్త్రీయంగా, చట్టబద్ధంగా నిర్వహించగలరని, తద్వారా దేశ సమగ్రతను పరిరక్షించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన ఎన్ఐఏ హైదరాబాద్ బృందాన్ని ఆమె అభినందించారు. ముఖ్యంగా కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఎస్పీ శ్రీ స్వప్నిల్ మహాజన్ ని ప్రత్యేకంగా అభినందించి, తెలంగాణ పోలీస్ అకాడమీ తరఫున జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ కె. నరహరి, అకాడమీ ఇండోర్ , అవుట్‌డోర్ శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు. శిక్షణలో పాల్గొన్న అధికారులు ఈ కార్యక్రమం ద్వారా ఉగ్రవాద నిరోధక దర్యాప్తు అంశాలపై విలువైన అవగాహన లభించిందని అభిప్రాయపడ్డారు. దేశ భద్రతకు సంబంధించిన కీలక అంశాలపై పోలీసు అధికారుల సామర్థ్యాలను పెంపొందించేందుకు భవిష్యత్తులో కూడా జాతీయ స్థాయి సంస్థల సహకారంతో ఇలాంటి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలంగాణ పోలీస్ అకాడమీ తెలిపింది.




సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్‌ను సన్మానిస్తున్న బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సురేష్, తదితరులు

## క్రింది నుంచి వచ్చిన వ్యక్తి దేశాల భూపాల్

### బీ ఆర్ ఎస్ నేత సురేష్

**శంషాబాద్, జూన్ 10 (ప్రభాత ఉదయం)**

సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గా పనిచేస్తున్న దేశాల భూపాల్ అట్టడుగు స్థాయి నుంచి ఎంతో కష్ట పడి పైకి వచ్చిన వ్యక్తి అని బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు, తొండుపల్లి కి చెందిన సురేష్ అన్నారు. బుధవారం దేశాల భూపాల్ ను తొండుపల్లి లో సురేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. పేద ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి దేశాల భూపాల్ అని గుర్తు చేశారు. సమాచార హక్కు చట్టం కమిషనర్ గా ఆయన అన్ని రంగాల ప్రజలకు సేవ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశాల భూపాల్ ను సన్మానించిన వారిలో టీ యూ డబ్ల్యూ జె ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, టీ యూ డబ్ల్యూ జె ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అప్పారెడ్డి గూడెం భీమయ్య తో పాటు పలువురు ఉన్నారు.



దేశాల భూపాల్ ను సన్మానిస్తున్న టీ యూ డబ్ల్యూ జె ఎలక్ట్రానిక్ మీడియా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్, టీ యూ డబ్ల్యూ జె ప్రింట్ మీడియా రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అప్పారెడ్డి గూడెం భీమయ్య లు





### 100 మంది వాహనదారులకు

## ఉచితంగా హెల్మెట్ల పంపిణీ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం):**

వాహనదారులు ప్రయాణ సమయంలో ప్రమాదాల నుంచి బయటపడేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాల గద్వాల సీఐ "టి.శ్రీను అన్నారు. అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించడానికి బుధవారం గద్వాల మండలం పూడూరు గ్రామంలో గద్వాల సీఐ టి.శ్రీను, రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వాహనదారులకు 100 హెల్మెట్లను పంపిణీ చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణ సమయంలో సెల్ ఫోన్ల కంటే ముందుగా హెల్మెట్ పెట్టుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్లలో ప్రయాణం చేసే సమయంలో విధిగా సీటు బెల్టు ధరించాలని అన్నారు. ప్రమాదాల బారినపడి ప్రాణాలను కోల్పోయి కుటుంబ సభ్యులకు దూరం కావద్దన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సందెరాళ్ల పోటీల సాక్షిగా పల్లెల్లో స్టెరాయిడ్స్' కలకలం

**గ్రామ సభలలో వెలుగులోకి వచ్చిన విస్తుపోయే నిజాలు.**

**తాత్కాలిక బలం కోసం మోతాదుకు మించి యాంటిబయాటిక్స్, హార్మోన్ ఇంజెక్షన్లు వాడుతున్న పోటీదారులు.**

**కర్ణాటక సరిహద్దుల నుండి అక్రమ రవాణా.. రహస్య వాట్సప్ గ్రూపుల ద్వారా దందా... మెడికల్ షాపులు, ఆర్.ఎమ్.పి లపై డ్రగ్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ ఏది?**

**జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజల విజ్ఞప్తి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్10 (ప్రభాత ఉదయం)**




గ్రామీణ ప్రాంతాల్లో శారీరక బలానికి, పౌరుషానికి ప్రతీకగా నిలిచే సాంప్రదాయ 'సందెరాళ్ల (బరులు) ఎత్తే పోటీలు' నేడు ప్రమాదకరమైన డ్రగ్స్, స్టెరాయిడ్స్ మాఫియా చేతుల్లో చిక్కుకుపోవడం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. కేవలం గెలుపే లక్ష్యంగా కొందరు యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి మోతాదుకు మించి హానికరమైన స్టెరాయిడ్ ఇంజెక్షన్లను తీసుకుంటున్నారనే చేదు నిజం ఇటీవల నిర్వహించిన గ్రామ సభలలో అధికారుల దృష్టికి రావడంతో జిల్లాలో తీవ్ర కలకలం రేగుతోంది. పోటీలలో గెలవాల్సింది క్రమశిక్షణతో కూడిన శారీరక దృఢత్వంతోనే కానీ.. ఇలాంటి కృత్రిమ విషపూరిత మందులతో కాదని యువతకు, వారి తల్లిదండ్రులకు గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ,పోలీసుల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

**విషపూరిత సంస్కృతి - ప్రాణాంతక ఫలితాలు:**

జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటిదొడ్డి, ధరూర్, మల్దకల్, అయిజ వంటి సరిహద్దు మండలాల్లో పండుగలు, జాతర్లు, గ్రామ దేవతల ద్యావర్లు, ఉర్సుల సందర్భంగా 40 కేజీల నుండి 120 కేజీల వరకు బరువుగల సందెరాళ్లను ఎత్తే పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ పోటీలలో పాల్గొనే 20-30 సంవత్సరాల వయసున్న యువత.. ఇటీవల బరువులు సులభంగా ఎత్తడానికి స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్లను విచ్చలవిడిగా వాడుతున్నారు. పోటీలు జరిగిన గ్రామాల్లో వాడి పారేసిన ఇంజెక్షన్ సిరంజీలు లభ్యమవడంతో స్థానిక ప్రజలలో తీవ్ర భయాందోళనలు మొదలయ్యాయి. తాత్కాలికంగా కండలు పెంచే ఈ కృత్రిమ మందుల వల్ల భవిష్యత్తులో గుండెపోటు, కిడ్నీలు ఫెయిల్ అవ్వడం, కాలేయం పాడైపోవడం, నపుంసకత్వం వంటి ప్రాణాంతక సమస్యలు వస్తాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**వాట్సప్ గ్రూపుల ద్వారా రహస్య దందా - సరిహద్దుల నుండి దిగుమతి:**

స్టెరాయిడ్స్, యాంటిబయోటిక్స్ , ఇతర మాత్రలు సరఫరా చేయడంలో పెద్ద నెట్‌వర్క్ ఉన్నట్లు తెలుస్తోంది. ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా, కేవలం రహస్య వాట్సప్ గ్రూపుల వేదికగా ఈ ఇంజెక్షన్ల ఆర్డర్లు, డెలివరీలు జరిగిపోతున్నాయి. టాక్సిమ్ 250ఎంజీ, ఒకేవై బూస్ట్ 1000 ఎంజీ, ప్లామింటా వంటి యాంటిబయోటిక్స్ లు పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం నుండి నాణ్యత లేని, నిషేధిత స్టెరాయిడ్స్, హార్మోన్ ఇంజెక్షన్లు గద్వాల నియోజకవర్గంలోని పల్లెలకు పెద్ద ఎత్తున దిగుమతి అవుతున్నాయి. స్థానికంగా ఉండే కొందరు అవగాహన లేని ఆర్.ఎమ్.పి లు, డ్రగ్ కంట్రోల్ అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఆసరాగా చేసుకుని మెడికల్ షాపుల నిర్వాహకులు యువతకు వీటిని విక్రయిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



సందెరాళ్లు ఎత్తే వాళ్లు (ఫైల్ పొటో)

**పల్లెలో నిఘా పెంచాలీ**

పల్లెల్లో యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఈ స్టెరాయిడ్స్, యాంటిబయోటిక్స్ ఇంజెక్షన్ల సంస్కృతిపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మరియు మేధావులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కర్ణాటక నుండి వచ్చే అక్రమ స్టెరాయిడ్స్ రవాణాను అడ్డుకోవడానికి డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, పోలీస్ శాఖ సంయుక్తంగా సరిహద్దు ప్రాంతాల్లో నిరంతర తనిఖీలు చేపట్టాలని, రహస్యంగా ఇంజెక్షన్లు సరఫరా చేసే వాట్సప్ నెట్‌వర్క్‌లను సైబర్ పోలీస్ సాయంతో ఛేదించి, అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎలాంటి డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా స్టెరాయిడ్స్, హై-డోస్ యాంటిబయాటిక్స్, పెయిన్ కిల్లర్ ఇంజెక్షన్లు అమ్మే మెడికల్ షాపుల ను నిరంతరం తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఆర్.ఎమ్.పి లపై చర్యలు తీసుకోవాలి.

**దృష్టి సారిస్తాం: మల్దకల్ ఎస్ఐ శ్రీహరి**

గ్రామాలలో నిర్వహిస్తున్న సందెరాళ్ల పోటిలపై దృష్టిసారిస్తాం. యువత యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్స్ వినియోగించకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తాం.




## కొత్త కనెక్షన్‌కు మామూళ్లు ఇవ్వలేదని త్రాగు నీటి సరఫరా బంద్ చేసిన లైన్‌మెన్!

### మున్సిపల్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లినా స్పందించని వైనం

### లంచం ఇవ్వనిదే గద్వాల మున్సిపాలిటీలో ఏ పనీ జరగడం లేదు: పట్టణ ప్రజల ఆగ్రహం!.. గద్వాల మున్సిపాలిటీలో రాజ్యమేలుతున్న అవినీతి!

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్10 (ప్రభాత ఉదయం)**

గద్వాల మున్సిపాలిటీలో అవినీతి ఏ స్థాయికి చేరిందో చెప్పడానికి నిదర్శనంగా, కొత్తగా తీసుకున్న వాటర్ కనెక్షన్‌కు మామూళ్లు ఇవ్వలేదన్న నెపంతో ఏకంగా త్రాగునీటి సరఫరానే నిలిపివేసిన దారుణ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మున్సిపాలిటీ పరిధిలోని భీంనగర్‌లో నివసిస్తున్న ఓ ఇంటి యజమాని తన ఇంటి అవసరాల నిమిత్తం గత ఏప్రిల్ నెలలో త్రాగునీటి కనెక్షన్ కోసం మున్సిపాలిటీ నుంచి అన్ని రకాల అనుమతులు పొందారు. ఇందుకోసం ప్రభుత్వం నిర్ణయించిన రుసుము రూ. 7,050లను చలాన్ రూపంలో అధికారికంగా చెల్లించారు. అంతటితో ఆగకుండా వాటర్ కనెక్షన్ పైప్‌లైన్ మరియు కూలీల ఖర్చుల కోసం అదనంగా మరో రూ. 2,300 కూడా ఖర్చు చేశారు. కనెక్షన్ తీసుకున్న మొదటి నెల రోజుల పాటు త్రాగునీటి సరఫరా సక్రమంగానే సాగింది. అయితే, గత 15 రోజుల నుంచి సదరు ఇంటికి త్రాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పైప్‌లైన్‌లో ఏదైనా సాంకేతిక సమస్య ఉందేమోనని భావించిన బాధితుడు, స్థానిక వాటర్ లైన్‌మెన్ ను ఫోన్ ద్వారా సంప్రదించారు. దీనిపై లైన్‌మెన్ స్పందిస్తూ... "మాకు ఇవ్వాల్సిన మామూళ్లు (లంచం) ఇవ్వలేదు కాబట్టే లైన్ కట్ చేశాను. నువ్వు ఎవరికైనా చెప్పుకో... మామూళ్లు ఇస్తేనే త్రాగునీటి సరఫరా పునరుద్ధరిస్తాం" అని బహిరంగంగానే బెదిరిస్తూ, ఖరాకండిగా సమాధానం ఇచ్చాడు.

**అధికారుల ఉదాసీనత -- ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం:**

లైన్‌మెన్ మాట్లాడిన ఆడియో, లంచం వ్యవహారాన్ని ఒక వార్డు కౌన్సిలర్ గద్వాల మున్సిపల్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని, లైన్‌మెన్‌తో మాట్లాడి త్రాగునీటి సరఫరాను వెంటనే పునరుద్ధరిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చి మూడు రోజులు గడుస్తున్నా, ఇప్పటి వరకు ఆ ఇంటికి చుక్క నీరు కూడా విడుదల కాలేదు. ఒక మున్సిపల్ ఛైర్మన్ చెప్పినా కింది స్థాయి సిబ్బంది వినకపోవడం చూస్తుంటే మున్సిపాలిటీలో అవినీతి తిమింగలాలు ఏ స్థాయిలో రాజ్యమేలుతున్నాయో అర్థమవుతోంది. ప్రభుత్వ నిబంధనల మేర త్రాగు నీటి కనెక్షన్ కోసం ప్రభుత్వానికి చలాన్ కట్టినా, లంచం ఇవ్వలేదన్న ఒకే ఒక్క కారణంతో సామాన్య ప్రజల ప్రాథమిక హక్కైన త్రాగునీటిని నిలిపివేయడంపై పట్టణ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంచం ఇవ్వనిదే గద్వాల మున్సిపాలిటీలో ఏ చిన్న పనీ కావడం లేదని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇది ఇలా ఉండగా రాజకీయ నాయకులు పలుకుబడితో ఎలాంటి అపరాద రుసుం చెల్లించకుండా అనేక మంది డ్రింకింగ్ వాటర్ కనెక్షన్ పొందారు. నిబంధనల మేరకు అస్తిపన్ను, డ్రింకింగ్ రుసుము చెల్లిస్తేనే కొత్త కనెక్షన్ ఇవ్వాలి. అన్ని చెల్లించిన వారికి ముడుపులు ఇవ్వాలి, రాజకీయ నాయకుల జోక్యంతో కనెక్షన్ వారి నుంచి ఎలాంటి ముడుపులు అడగడం లేదు. గద్వాల మున్సిపాలిటి అన్ని వార్డులలో కొత్త కౌన్సిలర్లు ఎన్నుకోబడారు. వాళ్లకు పాలన మీద పట్టు దొరకకపోవడంతో మున్సిపాలిటిలో కింది స్తాయి సిబ్బంది నుంచి పై స్థాయి అధికారి వరకు ఇష్టారాజ్యం అయిపోయిందని పలు వార్డుల ప్రజలు ఆరోపిస్తున్నారు. కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు వార్డు సమస్యలతో పాటు పాలన పై పట్టు సాధిస్తే భవిష్యత్ ఉంటుంది. లేకపోతే శీఅవ ఎఅఎవ ూవ్శ్రీవఎవత్ం లాగ ఇదొకసారి ప్రజలు అవకాశం ఇచ్చే అవకాశంముంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరియు జిల్లా కలెక్టర్ స్పందించి, లంచగొండి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, తక్షణమే సదరు ఇంటికి త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని భీంనగర్ కాలనీవాసులు మరియు పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అనారోగ్య సమస్యలతో మహిళ ఆత్మహత్య

**బుద్వేల్ , జూన్ 10 (ప్రభాత ఉదయం) :**



రేష్మ బేగం

అనారోగ్య సమస్యల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై పైడి నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. శాస్త్రిపురం అన్సారీ రోడ్ కు చెందిన షేక్ ముస్తఫా, రేష్మ బేగం (26) లు ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక పాప ఉంది. ప్రస్తుతంలక్ష్మీగూడా రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్నారు. గత కొన్ని రోజులుగా రేష్మా బేగం ఆనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంది. తన భర్త తన కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా తన ఆరోగ్యం ఎంతకీ కుదుటపాకపోవడంతో మనస్థాపానికి గురైంది. ఆసుపత్రుల చుట్టూ తిరిగి తిరిగి విసుగు చెందిన రేష్మా బేగం మంగళవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు చున్నితో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భర్త, మృతురాలి అక్క ఎంత కొట్టిన డోర్ తీయకపోయేసరికి అనుమానం వచ్చి డోర్ బద్దలు కొట్టేసరికి రేష్మ బేగం విగతజీవిగా పడి ఉంది. వెంటనే కుటుంబ సభ్యులు ఉస్మానియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. కాని అప్పటికే రేష్మా బేగం మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. రేష్మా బేగం అనారోగ్య సమస్యలతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లి ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## నెట్టెంపాడులో అగ్ని ప్రమాదం...

### పూర్తిగా దగ్ధమైన నివాసం...

### ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసిన ఫైర్ సిబ్బంది.

**గద్వాల జిల్లా ప్రతిని, జూన్10 (ప్రభాత ఉదయం)**

ధరూర్ మండలంలోని నెట్టెంపాడు గ్రామంలో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. వ్యవసాయ పొలం పక్క నుండి నిప్పు రవ్వలు చెలరేగి వెంకట్ రెడ్డి ఇంటిపై పడటంతో ఇల్లు పూర్తిగా అగ్ని ప్రమాదానికి గురై కాలి బూడిదయింది. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకవచ్చారు. కాగ బాధితుడు గత కొంత కాలంగా ఇల్లు ఖాళీ చేసి వేరే చోట నివసిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆస్తినష్టం వాటిలినట్లు తెలిసింది.

# భార్య వేధిస్తోందని... పథకం పన్ని.. సుఫారి ఇచ్చి... హతమార్చిన భర్త

## చిన్న పొరపాటుతో పోలీసులకు చిక్కి.. కటకటాల వెనక్కి..

శేరిలింగంపల్లి, జూన్ (ప్రభాత ఉదయం)



మృతురాలు మీనా దేవి



భర్త అనిల్ కుమార్ సాహు

ఐడిఎ బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. బీహార్‌కు చెందిన కిరాయి హంతకుల గ్యాంగ్‌తో సహా నిందితుల అరెస్ట్ చేశారు. గత నెల30వ తేదీ రాత్రి, గండిగూడెం గ్రామ శివారులో 36 ఏళ్ల వివాహిత మీనా దేవి హత్యకు గురయ్యారు. ఆమె భర్త అనిల్ కుమార్ సాహు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలిద్దరూ కూరగాయల మార్కెట్ నుంచి బైక్‌పై ఇంటికి తిరిగి వస్తుండగా, ఒక మీటర్ ఫ్యాక్టరీ సమీపంలో వారి బైక్ అకస్మాత్తుగా ఆగిపోయిందని,తాను బైక్‌ను మళ్లీ స్టార్ట్ చేయడానికి ప్రయత్నిస్తుండగా, రోడ్డు పక్కనున్న పొదల నుంచి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి అతని భార్యను లాగి పొదల్లోకి తీసుకెళ్లినట్లు , భయంతో తాను కొంత దూరం వెళ్లిపోయినట్లు అప్పట్లో పోలీసులకు చెప్పాడు. తరువాత తన భార్యను రక్షించేందుకు తిరిగి వచ్చానని అక్కడికి చేరుకోగానే నిందితులు ఆమె గొంతు కోసి హత్య చేశారని ,ఆమెను కాపాడేందుకు ప్రయత్నించిన తనపై కూడా దాడి చేసి గాయపరిచారని, అతను పొదల్లోకి పారిపోవడంతో, నిందితులు తన బైక్‌ను తీసుకుని అక్కడి నుంచి పరారయ్యారని పోలీసులకు తెలిపాడు. మృతురాలి సోదరుడు సోను లాల్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఆర్‌సీ పూర్ డివిజన్ బృందం, అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో, సైబరాబాద్ ఎస్‌ఓటీ అధికారి పి శోభన్ కుమార్ ఆధ్వర్యంలో ఎనిమిది ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. చివరకు కేసును ఛేదించి, భర్తతో పాటు బీహార్‌కు చెందిన కిరాయి హంతకుల గ్యాంగ్ సభ్యుల్లో ఒకరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.ఈ కేసు గురించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, భర్త తన భార్యపై పగ పెంచుకున్నాడని , ఆమె గత మూడు సంవత్సరాలుగా భర్త సంపాదించిన డబ్బును తన తల్లిదండ్రులకు పంపిస్తూ ఉండేదని, ఇటీవల భర్త అనిల్ కు జరిగిన ఒక ప్రమాదం తర్వాత అతను శారీరకంగా బలహీనపడటంతో, తనను భార్య నిర్లక్ష్యం చేస్తోందని భావించాడని, దీంతో ఆమెను హత్య చేయాలని నిర్ణయించుకున్నాడని పోలీసులు చెప్పారు. అందులో భాగంగా భర్త అనిల్ కు రింకు కుమార్ అనే నేర చరిత్ర కలిగిన వ్యక్తి పరిచయం ఉందని అతనికి తన భార్యను హత్య చేయడానికి రూ. 2 లక్షలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు.దీనికి రింకు కుమార్ అంగీకరించి, తన సహచరులు రంజన్, నీరజ్ లను వెంట తీసుకుని వచ్చాడు. గత నెల 29న నిందితులు హైదరాబాద్ కు చేరుకుని అనిల్ ను కలిశారు. హత్య జరిగే తేదీ, సమయం, అనంతరం తప్పించుకునే మార్గం అన్నింటినీ ముందుగానే ప్రణాళిక సిద్ధం చేశారు.మే 30 రాత్రి తిరిగి వచ్చి పథకం ప్రకారం హత్య చేశారు. నేరం అనంతరం బైక్‌ను నగర శివారులో వదిలేసి, ప్రైవేట్ బస్సులో బీహార్‌కు పారిపోయారు.ఈ నేపథ్యంలో దర్యాప్తులో మరో విషయం బయటపడింది. ఈ ఘటనను గుర్తు తెలియని వ్యక్తులు తన భార్యను అపహరించి, లైంగిక దాడి చేసి, హత్య చేసినట్లు కనిపించేలా భర్త నాటకం ఆడాడు. పోలీసులను, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు మృతురాలి చేతులు, వెన్నుపై పైపై గాయాలు కూడా చేశాడు. తనపై ఉన్న గాయాలు కూడా నిందితులతో జరిగిన పెనుగులాటలో ఏర్పడ్డట్లు చూపించేందుకు ఉద్దేశపూర్వకంగా చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడు రంజన్‌ను బీహార్ రాష్ట్రంలోని పశ్చిమ చంపారన్ జిల్లా, బేటియా సమీపంలోని చన్పాటియా ప్రాంతంలో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై తీసుకువచ్చారు. మృతురాలి భర్త అనిల్‌ను కూడా అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న రింకు కుమార్, నీరజ్‌లను పట్టుకునేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పోలీసులు తెలిపారు పోలీసుల సమాచారం ప్రకారం, రింకు కుమార్ గంజాయి, మద్యం అక్రమ రవాణా, అపహరణలు తదితర నేరాల్లో నిందితుడిగా ఉన్నాడు. పంజాబ్, హర్యానాల్లో కూడా అతనిపై పలు కేసులు ఉన్నట్లు, నీరజ్ పై బీహార్‌లో ఏడు హత్యా నేరం, ఆస్తి సంబంధిత నేర కేసులు నమోదయ్యాయని, ప్రస్తుతం అతను స్థానికంగా డీజే కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడని పోలీసులు తెలిపారు.

**చిన్న పొరపాటుతో పోలీసులకు చిక్కిన భర్త**

పోలీసులను తప్పుదారి పట్టించే విధంగా హతురాలి భర్త చేసిన పన్నాగం బెడిసికొట్టింది. అతను చేసిన చిన్న పొరపాటుతో పోలీసులకు చిక్కుడు. ఈ కేసులో ఎన్నో సాంకేతిక అంశాలను పరిగణనలోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో సుఫారి హత్య కోసం కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం అతను వాళ్ళకు ప్రయాణానికి కావలసిన టిక్కెట్లు బుక్ చేయడంతో ఈ కేసులో పోలీసులకు ఆధారం లభించింది. అంతేకాకుండా ఎన్నో సాంకేతిక అంశాలను పరిగణనలోకి చేసిన దర్యాప్తు చేయడంతో పోలీసులు ఈ కేసును ఎట్టకేలకు ఛేదించారు. ఈ కేసును ఛేదించిన పోలీసు బృందాలను ఉన్నతాధికారులు అభినందించారు.

## గద్వాలలో పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్10 (ప్రభాత ఉదయం)



గద్వాల పట్టణంలోని భీంనగర్ లో పట్టపగలే తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఇంటి యజమాని రహ్మత్ పాష ఉద్యోగం నిమిత్తం ఆఫీస్ కు వెళ్లాడు. ఇంటికి తాళం వేసి ఉండడంతో ఇదే అదునుగా భావించిన గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. అయితే సాయంత్రం ఇంటికి రాగా అప్పటికే తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచి ఉండటంతో విషయాన్ని గమనించాడు. బీరువాను పగులగొట్టి అందులో ఉన్న 10-12 తులాల బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించాడు. జరిగిన సంఘటనను గద్వాల టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలానికి గద్వాల సీఐ టి.శ్రీను, ఎస్ఐ కళ్యాణ్ కుమార్ చేరుకొని పరిశీలించారు. క్లూస్ టీం ఆదారంగా పలు ఆదారాలు సేకరించారు. ఇంటి యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతామని పోలీసులు తెలిపారు.

## అవగాహన ఉన్న ఉద్యోగులను బిఎల్‌ఓగా నియమించాలి

రాజేంద్రనగర్, జూన్ 10(ప్రభాత ఉదయం)



అవగాహన ఉన్న ఉద్యోగులను బిఎల్‌ఓ లుగా నియమించాలని బిజెపి నాయకులు రాజేంద్రనగర్ ఆర్డిఓ ను కలిసి వినతి పత్రం అందజేశారు.బూతులలో కొంతమంది బి ఎల్ ఓ లు సరిగా పనిచేయడం లేదని బి ఎల్ ఎ -2 పై వివరించారు. ఈ విషయంలో తక్షణమే అవగాహన లేని బిఎల్‌ఓ లను తొలగించి కొత్త వాళ్ళని నియమించాలని కోరారు. కొంతమంది బి ఎల్ ఓ కి మ్యాపింగ్ అవగాహన ఎలా చేయాలో కూడా తెలియడం లేదన్నారు. ఎస్ ఐ ఆర్ కార్యక్రమం మహా యజ్ఞంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్ ఐ ఆర్ కన్వీనర్ మల్లారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, బీజేపీ ఆఫీస్ సెక్రటరీ విజయ్ కుమార్,హరి కిషన్ జి, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సందీప్ ముదిరాజ్, మల్లేష్ చారి పాల్గొన్నారు.

## గద్వాల్ ఫోక్సో కోర్టు తీర్పు

**నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1,000 జరిమానా**

**నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్10 (ప్రభాతఉదయం)



మైనర్ బాలికను మాయ మాటలతో లోబరుచుకుని అత్యాచారం చేసేందుకు ప్రయత్నించిన నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష రూ. 1000 జరిమాన విధిస్తూ గద్వాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ పొక్సో కోర్టు మేజిస్ట్రేట్ వి. శ్రీనివాస్ బుధవారం తీర్పును వెల్లడించారు.కేటి దొడ్డి మండలంలోని ఒక గ్రామానికి చెందిన మైనర్ బాలికను మాయ మాటలతో లోబరుచుకుని అత్యాచారం చేసేందుకు ప్రయత్నించగా చుట్టూ పక్కల వారు చూడగా నిందితుడు పారిపోగా బాలిక తల్లి పిర్యాదు మేరకు కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు ఇవ్వగ అప్పటి పోలీసులు క్రైమ్ కేసు నమోదు చెయ్యగా సి. ఐ విచారణ చేపట్టి విచారణ పూర్తి అయ్యాక కోర్టు లో చార్జి షీట్ వెయ్యడం జరిగింది. కోర్టు లో ట్రయల్స్ నడుస్తున్న సమయంలో జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ ఆదేశాల మేరకు డి.ఎస్పి మొగిలయ్య పర్యవేక్షణలో కేటి దొడ్డి ఎస్సై శ్రీనివాస్ సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తిసుకొని నేరస్తులను కోర్టులో ప్రవేశపెట్టగా పూర్వపరాలను విన్న ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ , సెషన్స్ పొక్సో కోర్టు మేజిస్ట్రేట్ వి. శ్రీనివాస్ నిందితుడు ఎరుకలి కాశిమన్న ఏ పెద్ద కాశిమన్న (63 ) 3 సంవత్సరాల జైలు శిక్ష , వేయి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులు టి. శ్రీను, ఎస్సై శ్రీనివాస్, పిపి విజయ్ కుమార్ , మరియు కోర్టు డ్యూటీ అధికారులు ఎస్సై జిక్కి బాబు, హెడ్ కానిస్టేబుల్ సాయి బాబా, కానిస్టేబుల్ మహేష్ లను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అభినందించారు.

## విద్యా వ్యాప్తికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

**నాణ్యమైన విద్యకు ప్రోత్సాహం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూన్ 10(ప్రభాత ఉదయం)



రాష్ట్రంలో విద్యా వ్యాప్తి కోసం ప్రయత్నిస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహాలను ఇస్తున్నదని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రకటించారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్గూడా లో బుధవారం మాకోన్ ప్లే స్కూల్ ను బుధవారం ఉదయం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మారుతున్న సామాజిక పరిస్థితులలో ప్రతి ప్రాంతంలో ప్లే స్కూల్ ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. పిల్లల భవిష్యత్తు పునాదులు వేయడంలో ప్లే స్కూల్ పాత్ర కీలకమైనదని తెలిపారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యా సంస్థల పనితీరును మెరుగుపరచడానికి గతంలో ఎన్నడు లేని విధంగా చర్యలు తీసుకుంటుందని వివరించారు. తక్కువ ఫీజులకు నాణ్యత గల విద్యను అందించే విద్యాసంస్థలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎప్పటికీ ఉంటుందని హామీ ఇచ్చారు. నాలుగు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా ఉన్న తను విద్య అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని చెప్పారు. మాకూన్స్ ప్రిన్సిపల్ వై. నవీన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు ఏం నరసింహ, కొలను సుభాష్ రెడ్డి, నార గూడెం మల్లారెడ్డి, నల్లింగ్ రమేష్, పెంటా రెడ్డి, విజయ్ కుమార్ వెంకటేష్, జయానంద రెడ్డి, కొండమీద హరినాథ్ ,నర్సింగరావు, బొక్క ప్రభాకర్ రెడ్డి అమర్నాథ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల్లో వాతావరణ ఒత్తిళ్లు అధిగమించే ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక బులిటెన్

**విడుదల చేసిన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజిరెడ్డి**

**హైయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి**

హైదరాబాద్, జూన్ 10(ప్రభాత ఉదయం)



ఆధునిక సాంకేతిక సలహాలు, సూచనలు ఉద్యాన రైతులకు సకాలంలో అందించడంలో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ముందుందని తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి అన్నారు. 2026 లో ఎల్ ని నో నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో 2026-27 సంవత్సరానికి గాను ఉద్యాన పంటల్లో ప్రత్యామ్నాయ పంట యాజమాన్య పద్ధతులపై 48 పేజీల ప్రత్యేక బులిటెన్ విడుదల చేసింది శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం. ఈ బులిటెన్ విడుదల చేసిన అనంతరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ బాలకిస్టా రెడ్డి మాట్లాడుతూ ...విద్యార్థులకు నైపుణ్యం, ఎంప్లాయిబిలిటీ పెరిగేందుకు ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యాన ఆధారిత అంకుర పరిశ్రమలకు చాలా భవిష్యత్తు ఉందని, దేశంలో ఇప్పటికీ 1,50,000 స్టార్టప్స్ ఉన్నాయని, భారతదేశం మూడో స్థానంలో ఉందని తెలిపారు. విద్యార్థులలో గ్లోబల్ కాంపిటీటివ్నెస్ పెరిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

**పత్యామ్నాయ పంటల ప్రణాళిక :వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు ఋతు పవనాలు కీలకమని, సరైన సమయంలో, సమ పాళ్లలో, సరైన మోతాదులో వర్షాలు ఉంటేనే ఖరీఫ్ లో దిగుబడులు బాగుంటాయని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజి రెడ్డి అన్నారు. పంటల సాగులో ఋతుపవనాలు ఆలస్యం కావడం, వర్షాలకు మధ్య చాలా వ్యవధి ఉండటం నష్టం కలిగిస్తుందని చెప్పారు. 2026 లో ఎల్లీనో ఉండనుందని, భారత వాతావరణ కేంద్రం ఇప్పటికే అంచనా వేసిందని, లాంగ్ పీరియడ్ యావరేజ్ ప్రకారం సాధారణ వర్షపాతం లో ఈ సంవత్సరం దేశంలో 90% ఉంటుంది అన్నారు. అయితే తెలంగాణ రాష్ట్రంలో సమపాళ్లలో వర్షపాతం ఉండే అవకాశాలు కనిపించడం లేదని డాక్టర్ రాజి రెడ్డి అన్నారు. మధ్య తెలంగాణ జిల్లాల్లో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువగా, అలాగే దక్షిణ, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని డాక్టర్ రాజి రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ నినో ప్రభావం పంటలపై తగ్గించేందుకు రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విడుదల చేసిన బులిటన్లో కూరగాయలు, పండ్ల తోటలు, పూల పంటలతో పాటు ఔషధ, సుగంధ ద్రవ్య పంటలు అలాగే ప్లాంటేషన్ పంటలపై ప్రత్యామ్నాయ ప్రణాళికలు, యాజమాన్య పద్ధతులు పొందుపర్చినట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు.



## అట్టహాసంగా ప్రారంభమైన సీఎస్‌కే ప్రీమియర్ లీగ్ సీజన్ -క్రికెట్ టోర్నమెంట్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం)

గద్వాల పట్టణం ఇండోర్ స్టేడియంలో 28వ వార్డు కౌన్సిలర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎస్‌కే ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్ బుధవారం యువనాయకులు బండ్ల సాయి సాకేత్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం మరియు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.క్రీడాకారులు గెలుపు ఓటమిలో సమానంగా స్వీకరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, తుమ్మల నర్సింహులు, యాదవ్, నిర్వాహకులు వినోద్ యునిస్ నాయకులు గోవిందు, ముత్యం రవి, ధర్మనాయుడు, ఫారుక్ , మహబూబ్, రవి రెడ్డి, లోకేశ్, వీరేష్ ఎంకే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న అధికారులకు సన్మానం

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 10(ప్రభాత ఉదయం):



మల్దకల్ మండల పరిషత్ కార్యాల యంలో పనిచేస్తున్న సూపరింటెం డెంటు పెద్ద నరసన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి, టైపిస్టు రెహమాన్ బదిలీపై వివిధ మండలా లకు వెళ్లారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాల్లో వీడ్కోలు పంచాయతీ కార్యదర్శులు అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. దీర్ఘకాలికంగా పని చేస్తూ వెళుతున్న అధికారులు ప్రతి ఒక్కరికి బదిలీలు ఉండడం సహజమేనని పలువురు అన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి మాబి బదిలీపై వెళుతున్న ఆమెకు శాలువా పూలమాలతో సత్కరించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శులు బదిలీపై వెళుతున్న అధికారులకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. మల్దకల్ కార్యదర్శిగా అర్జున్ బదిలీపై వచ్చిన సందర్భంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమలయ్య, కాజమీర్,లక్ష్మణ్ నాయక్, రాఘవేంద్ర గౌడ్, బసిరెడ్డి, భాస్కర్,శివన్న,రేణుకరి, రాజశేఖర్, కుర్తి రావులచెరువు సర్పంచ్ భగవంతు, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



సైబరాబాద్ కమిషనరేట్ లో నిర్వహించిన సమన్వయ కమిటీ సమావేశం...

## ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు 'శాశ్వత చెక్'.. రంగంలోకి సైబరాబాద్ సీపీ, హైడ్రా!

శేరిలింగంపల్లి : జూన్ 10,(ప్రభాత ఉదయం)

నిన్న కురిసిన భారీ వర్షాలకు సైబరాబాద్ పరిధిలోని ఐటీ ఉద్యోగులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో.. క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించిన సైబరాబాద్ సీపీ ఎం. రమేష్ తక్షణమే స్పందించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సైబరాబాద్ లో నీటిమునిగే ప్రాంతాల సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్, సీఎంసీ కమిషనర్ సృజనలతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో ఒక అత్యవసర ఉమ్మడి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఐటీ కారిడార్‌లో వర్షపు నీరు నిలవకుండా యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**'కమాండ్ కంట్రోల్' ద్వారా పర్యవేక్షణ**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన ఈ సమన్వయ సమావేశంలో ట్రాఫిక్ పోలీసులు, ఇరిగేషన్, హైడ్రా, తదితర కీలక శాఖల ప్రతినిధులు ప్రత్యక్షంగా, వర్చువల్ విధానంలో పాల్గొన్నారు. సైబరాబాద్ సీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ సర్కిల్ వారీగా అన్ని శాఖలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సమస్యాత్మక ప్రాంతాల మ్యాపింగ్ పూర్తి చేయాలి సూచించారు. భారీ వర్షాల సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేయడంతో పాటు డ్రోన్ల ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తారు. ప్రజలకు తక్షణ సమాచారం ట్రాఫిక్ అప్‌డేట్స్ అందించేందుకు అన్ని శాఖలు కలిసి ఒకే సోషల్ మీడియా వేదికను ఉపయోగించుకోవాలి నిర్ణయించారు. ఇటీవల బయోడైవర్సిటీ జంక్షన్ సహా పలు వరద ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించినట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. నాలాల్లో పేరుకుపోయిన పూడిక, ఆక్రమణలే వాటర్ లాగింగ్‌కు ప్రధాన కారణాలని స్పష్టం చేస్తూ, ఫ్లైఓవర్ల కింద నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. ప్రతి శాఖ నుంచి ఒక నోడల్ అధికారిని నియమించి, కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా 24/7 పర్యవేక్షణ ఉండేలా కార్యాచరణ రూపొందించినట్లు రంగనాథ్ వివరించారు. సీఎంసీ కమిషనర్ సృజన, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో గుర్తించిన మొత్తం 53 వాటర్ లాగింగ్ పాయింట్లకు ప్రత్యేక ఇన్‌చార్జ్ అధికారులను నియమించామన్నారు. వీటిలో 42 ప్రాంతాల్లో ఇప్పటికే పనులు పూర్తి కాగా మిగిలిన 17 పెండింగ్ పాయింట్లలో 15 ప్రాంతాలను అత్యంత కీలకమైన పాయింట్లుగా గుర్తించామన్నారు. గచ్చిబౌలి, మాదాపూర్, జీడిమెట్ల, కూకట్‌పల్లి, మియాపూర్, రాయదుర్గం, పటాన్‌చెరు వంటి ఐటీ, పారిశ్రామిక ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదల, వాటర్ పంపుల ఏర్పాటు, రోడ్ల మరమ్మతులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల సమయంలో ప్రజలకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ప్రభుత్వ విభాగాలు ఒకే బృందంగా పనిచేసి క్షేత్రస్థాయిలో శాశ్వత పరిష్కారాలు చూపడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు వెల్లడించారు.